



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 20 డిసెంబర్ 2025


అమీన్ పూర్ చెరువులో....

# రెక్కల మేళా....

చలికాలం వచ్చిందంటే అమీన్ పూర్ చెరువుకు వలస పక్షుల రాక....

విదేశీ పక్షులతో కళకళలాడుతున్న అమీన్ పూర్ చెరువు....

పక్షి వీక్షకులకు స్వర్గధామంగా మారిన అమీన్పూర్ పెద్ద చెరువు...

ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటున్న వలస పక్షులు...

ఒక్కప్పుడు సందడి చేసిన చెరువు... ఇప్పుడు తగ్గిపోయిన విదేశీ పక్షులు...

శీతాకాలంలో కలతప్పిన అమీన్పూర్ పెద్ద చెరువు

పెద్ద చెరువులో ఆరకొరకగా మాత్రమే విదేశీ పక్షుల దర్శనం...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువులో విదేశీ పక్షులు దర్శనమిచ్చాయి. ప్రతి ఏటా శీతాకాలంలో విదేశీ పక్షులు ఖండాలు దాటి, ఎగురుకుంటూ వేళ్ళ మైలు దాటి అమీన్ పూర్ కు వచ్చి ఇక్కడే గుడ్లు పెట్టి సంతానం చేసుకుని పిల్లలు పెద్దగా అయ్యాక మార్చు నెలలో తిరిగి వెళ్ళిపోతాయి, వివిధ రకాల




మిగతా 2 లో..

నదీ వారసత్వాన్ని


# అధ్యయనం చేద్దాం

మూసీ నది, హైదరాబాదు పరిణామ క్రమంపై గీతంలో ప్రదర్శన



**పటాన్ చెరు మేజర్ న్యూస్..**

.హైదరాబాదు నదీ వారసత్వాన్ని విమర్శనాత్మకంగా అధ్యయనం చేయడం కోసం 'మూసీ నది, హైదరాబాదు పరిణామం'పై శుక్రవారం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. దక్కన్ ఆర్కైవ్స్ సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) దీనిని నిర్వహించింది. చారిత్రక పత్రాలు, ఛాయాచిత్రాలు, మ్యాపులు,




మిగతా 2 లో..

అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో...

# ప్రాణ నష్ట నివారణ

**ఈనెల 22 వ తేదీన విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు.**




**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

.ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం, ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ) అధికారులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో
వీడియో కాన్ఫరెన్స్

మిగతా 2 లో..

# విపత్తు సమయంలో అవసరమైన సేవలు.

విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై 22న ప్రయోగాత్మకంగా మాక్ ఎక్సర్ సైజ్... జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఈ నెల 22వ తేదీన జిల్లాలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టేబుల్ టాప్ (మాక్) ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



మిగతా 2 లో..

## అమీన్ పూర్ చెరువులో....

# రెక్కల మేళా....

(మొదటి పేజీ తరువాయి..)

పక్షులు అమీన్ పూర్ పెద్ద చెరువుకు రావడం ప్రత్యేక విషయం అని చెప్పుకోవచ్చు, విదేశీ అతిధులు అమీన్ పూర్ కు రావడం పర్యాటకులను ఆకర్షించే విధంగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.ఒకప్పుడు సందడి చేసిన చెరువు ఇప్పుడు తగ్గిపోయిన విదేశీ పక్షుల రాక,ప్రతి శీతాకాలంలో 200 లకు పైగా విదేశీ పక్షుల సందడి.. ఫ్లెమింగ్ బర్డ్స్ , పింక్ ఫ్లమింగో, పేలికాన్, స్పాట్ బిల్డ్, కామన్ స్టిల్స్, గ్రే హైరాన్, వంటి ఇలా రకరకాల పక్షులు ప్రతి శీతాకాలంలో అమీన్ పూర్ చెరువుకు రావడం జరుగుతుంది.

చలికాలం ప్రారంభంతో చెరువుల్లో పక్షుల సందడి మొదలవుతుంది. ఆహారం అనుకూల వాతావరణం కోసం వలస పక్షులు గుంపులు గుంపులుగా చేరుతాయి. ప్రకృతి ప్రేమికులు ఫోటోగ్రాఫర్లకు ఆకర్షణంగా అమీన్ పూర్ పెద్ద చెరువు దర్శనమిస్తుంది. జీవ వైవిధ్యానికి ప్రతీకగా నిలిచిన అమీన్ పూర్ చెరువు, అమీన్ పూర్ పెద్ద చెరువుకు బయోడైవర్సిటీ హెరిటేజ్ సైటుగా గుర్తింపు పొందిన చెరువు,

ఐపీఎస్ అధికారి తేజ్ దీప్ కౌర్...

అమీన్పూర్ పెద్ద చెరువు దత్తత తీసుకున్నప్పుడు చెరువు శుద్ధిగా ఉండేది ఎలాంటి కెమికల్ మురుగు నీరు అనేది లేకుండా ఆమె చర్యలు తీసుకుంది. చెత్త డంపు అనే ప్లాస్టిక్ వ్యవస్థను తరిమికొట్టిన అధికారి, కలకలలాడే పెద్ద చెరువు ప్రకృతి అందాలతో విదేశీ పక్షుల రాకతో పర్యాటక ప్రాంతం ఆకర్షణంగా ఉండేది అని స్థానికులు చెబుతున్నారు. ఓ పక్క కబ్జాలు మరోపక్క కెమికల్ మురుగు నీరు...అమీన్పూర్ పెద్ద చెరువులోకి కలుషిత నీరు చేరి విదేశీ పక్షులకు ఆటంకం కలుగుతుంది.నీటి నాణ్యత దెబ్బతిని విదేశీ పక్షులు దూరమవుతున్న పరిస్థితి నెలకొంది. ప్రతి శీతాకాలంలో వచ్చే వలస పక్షులకు భంగం ఎదురవుతుంది. దుర్గంధం తో పాటు చెరువు జీవవైవిధ్యానికి ముప్పు తెచ్చే విధంగా ఏర్పడుతుంది. పక్షి ప్రేమికులు పర్యావరణ వేత్తలు ఆందోళన చెందుతున్నారు. మురుగునీటి అడ్డుకట్టకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. చిరు సంరక్షణలో అధికారుల నిర్లక్ష్యం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నిత్యం చెరువు చుట్టూ కబ్జాలు చేస్తూనే ఉన్నారు. అధికారులు మాత్రం ఆఫీసులకు పరిమితం అవుతున్నారు. తక్షణమే ఉన్నత అధికారులు అమీన్పూర్ పెద్ద చెరువును పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. చెరువు విస్తీర్ణం కుదించి పోవడంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని స్థానికులు వాపోతున్నారు.

## అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో...

# ప్రాణ నష్ట నివారణ



(మొదటి పేజీ తరువాయి..)

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు నిర్వహించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చు అని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని అన్నారు. ఈ నెల 22 న విపత్తు నిర్వహణపై మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పించామని చెప్పారు.గత వర్షాకాలం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురిసి, వరదలు సంభవించాయని తెలిపారుమరింత విస్తృతంగా ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్. నగేష్ జెడ్పి సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు ఆర్డీవో రమాదేవి అదనపు ఎస్పి మహేందర్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వీరభద్ర స్వామి పల్లకి సేవ

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

మార్గశిర అమావాస్యను పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ భద్రకాలి వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో వీరభద్ర స్వామి పల్లకి సేవను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు అనంతరం స్వామివారి పల్లకిని ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధల మధ్య ఊరేగించారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది.

## నదీ వారసత్వాన్ని అధ్యయనం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి..)

దృష్టాంతాలతో సహా అరుదైన ఆర్కైవల్ మెటీరియల్లను ఆలోచనాత్మకంగా సేకరించి, ప్రదర్శించారు. ఈ ప్రదర్శన సందర్శకులకు మూసీ నదితో హైదరాబాదు యొక్క దీర్ఘకాలిక, సంక్లిష్టమైన సంబంధం యొక్క ఆకర్షణీయమైన కథనాన్ని అందించాయి.దృశ్య, పాఠ్య రికార్డుల ద్వారా, 20వ శతాబ్దం ప్రారంభంలో వినాశకరమైన వరదల నుంచి జలాశయాల అభివృద్ధి, హైదరాబాదు యొక్క మౌలిక సదుపాయాలు, ల్యాండ్ స్కేపు (ప్రకృతి దృశ్యాన్ని) పునర్నిర్మించిన పట్టణ ప్రణాళికల వరకు, నగరం యొక్క పరివర్తనను ఈ ప్రదర్శనలో చూపారు. పర్యావరణ సవాళ్లు పౌర ప్రతిస్పందనలను, దీర్ఘకాలిక పట్టణ పరిణామాన్ని ఎలా ప్రభావితం చేశాయో ఈ ప్రదర్శనలో ప్రముఖంగా చూపారు.పర్యావరణ స్థితిస్థాపకత, పట్టణాభివృద్ధి, చారిత్రక జ్ఞాపకాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత వంటి కీలక అంశాలను ఈ కార్యక్రమం నొక్కి చెప్పింది. చరిత్రకారులు, ఆర్కైవిస్టులు, పరిశోధకులు, విద్యార్థులను ఒకచోట చేర్చి హైదరాబాదు నదీ వారసత్వాన్ని విమర్శనాత్మకంగా అధ్యయనం చేయడానికి తోడ్పడింది.ఈ ప్రదర్శనకు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, చరిత్ర ఔత్సాహికులు హాజరయ్యారు. నగరం యొక్క గతాన్ని అర్థం చేసుకోవడానికి, హైదరాబాదు గుర్తింపును రూపొందించడంలో మూసీ నది యొక్క శాశ్వత ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి తోడ్పడినట్టు వారు అభిప్రాయపడ్డారు.

## విపత్తు సమయంలో అవసరమైన సేవలు.

(మొదటి పేజీ తరువాయి..)

సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక, ప్రమాదాలు,వరదలు, విపత్తులు సంభవించిన సమయాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంపొందించేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించాలని ఆదేశించింది.ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్ లోని టీ.జీ.ఐ.సి.సి.సి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎన్.డీ.ఎం.ఎ మేజర్ సుధీర్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ హసనైన్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ ఇతర ఉన్నథాధికారూలతొ కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాక్ ఎక్సర్ సైజ్ చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీ.ఎస్, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఉన్నతాధికారులు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్ మాట్లాడుతూ .జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలలో అనుకోని ప్రమాదాలు సంభవిస్తే అవసరమైన సహాయక చర్యలు చేపట్టడానికి పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖ వైద్య ఆరోగ్య శాఖ రెవెన్యూ పోలీస్ యంత్రాంగంతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విపత్తులు సంభవించిన సమయంలో సమర్థవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు . ఈ నెల 22వ తేదీ నాటి మాక్ ఎక్సర్ సైజ్ సందర్భంగా ఈ తరహా అన్ని చర్యలు ప్రయోగాత్మకంగా చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పలు పరిశ్రమలలో ప్రమాదాలు చోటుచేసుకుని మరణాలు సంబంచించడం ,వంటి విపత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విపత్తుల నిర్వహణ విషయంలో అప్రమత్తతను పెంపొందించేందుకు 22న మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించాలని ఆదేశించిందని అన్నారు. లమాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించడం వల్ల విపత్తులను ఎదుర్కొనే విషయంలో ఏ మేరకు సన్నద్ధత కలిగి ఉన్నామనే విషయం వెల్లడి అవుతుందని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరి చేసుకునేందుకు, అవసరమైన పరికరాలను సమకూర్చుకునేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు.విపత్తుల సమయంలో నీటిపారుదల, అగ్నిమాపక, విద్యుత్, రహదారుల, పోలీస్, రెవెన్యూ, వైద్య, పౌరసరఫరాల తదితర శాఖల అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మాధురి , జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ , ఎస్పీ రఘునందన్ రావు , జి ఏం , డి ఐ సి తుల్జా నాయక్ , జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు ,డి టి ఓ అరుణ , కలెక్టరేట్ విపత్తుల నిర్వహణ విభాగం పర్యవేక్షకుడు లింగ శేఖర్ , ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, వైద్యారోగం, పోలీస్, మున్సిపల్ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కొరివి కృష్ణ స్వామి వర్ధంతి



**జహీరాబాద్, మేజర్ న్యూస్:**

రాష్ట్ర ముదిరాజ్ సంఘం వ్యవస్థాపకులు హైదరాబాద్ మాజీ మేయర్ ప్రముఖ రచయిత జర్నలిస్ట్ శ్రీ కె. కొరివి క ృష? స్వామి ముదిరాజ్ వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని ముదిరాజ్ భవన్ లో ఘనంగా క ృష? స్వామి ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్, గోపాల్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహానీయుడు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, పాత్రికేయుడు, విద్యావేత, బహుముఖ ప్రజ్ఞా శీలి, ఆ మహానీయుడు క ృషితో హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ ఏర్పడిందని ఆయన ఆశయాలను ముందుకు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొరివి క ృష?స్వామి సేవాసమితి నియోజకవర్గ అధ్యక్షులు షికారి శ్రీనివాస్ ముదిరాజ్, పెద్దలు గోపాల్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి షికారి గోపాల్ ముదిరాజ్, డాక్టర్ వెంకట్ ముదిరాజ్, జహీరాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ ముదిరాజ్, పట్టణ క్యాషియర్ తుకారాం ముదిరాజ్, పట్టణ సహాయ కార్యదర్శి విజయ్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు విట్టల్ ముదిరాజ్, సలహాదారులు పాండు ముదిరాజ్, శాంతి నగర్ ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు లింగమయ్య ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, కోకన్వీనర్ అర్జున్ ముదిరాజ్, శాంతినగర్ జోన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి హరీష్ ముదిరాజ్, క్యాషియర్ నరేష్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పునాది స్థాయిలోనే కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం పనులు



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నిర్మాణ పనులు పునాది స్థాయిలోనే నిలిచిపోయాయి. ఆరు నెలల క్రితం మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఈ క్యాంప్ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులను కేటాయించినప్పటికీ, పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు.అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నిర్మాణ పనులు మందగించాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకొని, భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# సర్పంచ్ కు ఘనంగా సన్మానం



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన విద్యా సాగర్ కు పూల మాలలతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం కోహిర్ మండల పరిధిలోని బడంపేట గ్రామంలోని శ్రీ రాచర్ల స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం సర్పంచ్ విద్యా సాగర్ కు శాలువ పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తమ్మలి తొట మల్లన్న పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా గురుకుల భవనం

**కంది మేజర్ న్యూస్.**



మండల కేంద్రానికి సమీపంలోని కంది ప్రాంతంలో రూ.5 కోట్ల వ్యయంతో మైనార్టీ గురుకుల పాఠశాల భవనాన్ని నిర్మించారు. అయితే కొద్దిపాటి పనులు మిగిలి ఉండటంతో భవనం ఇంకా వినియోగంలోకి రాలేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏడాదికి పైగా ఈ భవనం నిరుపయోగంగా మారింది.ఇదే సమయంలో మైనార్టీ గురుకుల పాఠశాలను అద్దె భవనంలో కొనసాగించాల్సి వస్తోంది. అవసరమైన చిన్నచిన్న పనులు పూర్తి చేస్తే వెంటనే కొత్త భవనాన్ని వినియోగంలోకి తీసుకురావచ్చని స్థానికులు చెబుతున్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ భవనాన్ని తక్షణమే ప్రారంభించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# తెగిపడిన విద్యుత్ వైర్లు..

## చెలరేగిన మంటలు.. తప్పిన ప్రమాదం..

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



మండల కేంద్రమైన న్యాల్కల్ లోని బీసీ కాలనీలో రోడ్డుపై విద్యుత్ వైర్లు తెగిపడి మంటలు మంటలు చెలరేగాయి. విద్యుత్ వైర్లు తెగిపడటంతో కాలనీలో ఇళ్ల మధ్య ఉన్న విద్యుత్ వైర్లు శుక్రవారం ఒక్కసారిగా తెగిపడ్డాయి. ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ రోడ్డుపై ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ వైర్లు తెగిపడిన విషయాన్ని ఆ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే కొత్త వైర్లను ఏర్పాటు చేశారు. దీంతో కాలనీ వాసులంతా ఊపిరి పిలుస్తున్నారు. విద్యుత్ వైర్లు తెగిపడే వరకు విద్యుత్ శాఖ అధికారులు స్పందించకపోవడంపై కాలనీ వాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు, వైర్లు ఇబ్బంది ఉన్నచోట వెంటనే మరమ్మతులు చేయించి ప్రమాదాల జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. ఇదిలా ఉండగా బీసీ కాలనీలో ట్రాన్సా ్ఫరం ఏర్పాట చేస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడంపై అధికారుల తీర్పట్ల కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్సా ్ఫరాన్ని ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# క్లీన్ అండ్ గ్రీన్..!

## గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

గ్రామ విస్తీర?ంలో గల పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారిస్తానని సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో మురికి కాలువల శుభ్రతపై ద ృష్టి సారించి జేసిబి సహాయంతో క్లీన్ చేశారు. వెంట వెంటనే పనులు ప్రారంభిస్తానని, పాఠశాల వద్ద నుండి బిడెకన్నె గ్రామం వెళ్లే రోడ్డుపై ఉన్న చెత్త చెదారంతో నిండి ఉన్న మురికి కాలువను జేసిబి సహాయంతో సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి దగ్గర నుండి పనులు చేయించారు. త్వరలోనే గ్రామ పుర వీధులలో ఉన్న విద్యుత్ స్తంబాలకు వీది లైట్లు (విద్యుత్ విదీ దీపాలు) చెత్తకు ప్రత్యేకంగా డబ్బాలు ఏర్పాటు చేసి, ఆ డబ్బాలలో వేసిన చెత్తను నేరుగా ట్రాక్టర్ సహాయంతో తీసుకేల్లడం జరుగుతుందని తెలిపారు.



# ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయం

## మాజీ జెడ్పీటిసి కోలన్ బాల్ రెడ్డి ఘనంగా వైయస్సార్ కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**జిన్నారం మేజర్ న్యూస్:**
ఏసుక్రీస్తు ప్రేమ స్వరూపియని, ఆయన బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని జిన్నారం మాజీ జడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక వైయస్సార్ కాలనీలోని బెతానియా చర్చిలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సెమీ క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఏసుక్రీస్తు కొందరికే కాదు అందరికీ రక్షకుడు అన్నారు. సర్వ స ృష్టికి సువార్తను అందించడమే మన బాధ్యత అన్నారు. ఏసు బోధనలు అందరికీ ఆచరణీయమని ఆయన చూపిన మార్గంలో నడుచుకోవాలన్నారు. అనంతరం పాస్టర్లు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఏసు జీవిత చరిత్రపై ప్రదర్శించిన సాంస్క ృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో దైవజనులు ఏసుదాసు, మాణిక్యం, రాములు గౌడ్, సామ్యూల్, చలపతి, నిర్వాహకులు, క్రైస్తవ మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష..

## ఉజ్వల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్




**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**
సదాశివపేటలోని ఉజ్వల జూనియర్ కళాశాల యాజమాన్యం విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించాలని, ఉద్దేశంతో డిసెంబర్ 21 ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు సదాశివపేటలోని ఉజ్వల జూనియర్ కళాశాల ఆవరణలో పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ కూచి శ్రీనివాస్ తెలిపారు. ఈ పరీక్షకు పదవ తరగతి విద్యార్థులు అందరూ హాజరు కావచ్చునన్నారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పదవ తరగతి విద్యార్థుల్లో ఈ ప్రతిభ పరీక్ష ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు. మొదటి 25 ర్యాంకర్లకు ఉజ్వల జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యను ఉచితంగా అందిస్తామని, 26 ర్యాంకర్ల నుండి 50 ర్యాంకర్ల వరకు వచ్చిన విద్యార్థులకు కాలేజీ ఫీజులో 50% డిస్కౌంట్ ఉంటుందని, 51 నుండి 100 ర్యాంకులోపు వచ్చిన విద్యార్థులకు కాలేజీ ఫీజులో 25% డిస్కౌంట్ ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి సదాశివపేట పట్టణం మరియు చుట్టు పక్కల మండలంలోని పదవ తరగతి విద్యార్థులు అందరూ ఈ ప్రతిభా పరీక్షకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# సిరూర్ గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ గా గోల్ల మారుతి

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని సిరూర్ గ్రామ సర్పంచ్ గా ఘనంగా విజయం సాధించారు 23 ఓట్ల భారీ మెజారిటీతో వారు విజయం సాధించడం జరిగింది అని తెలిపారు నాకు ఓటేసి గెలిపించిన సిరూర్ గ్రామ ప్రజలందరికీ హ ృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధే తన ప్రధాన లక్షమాని స్పష్టం చేశారు గ్రామ ప్రజల పూర్తి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా క ృషి చేస్తానని తెలిపారు మా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి పదంలో నడిపిస్తానని వారు తెలిపారు

# రాయికోడ్ గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ గా బాలమోల రాధ తుకారాం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**




మండల కేంద్రమైన రాయికోడ్ గ్రామ సర్పంచ్ గా బాలమోల రాధ తుకారాం ఘనంగా విజయం సాధించారు 1359 ఓట్ల భారీ మెజారిటీతో వారు విజయం సాధించడం జరిగింది అని తెలిపారు నాకు ఓటేసి గెలిపించిన మా గ్రామ ప్రజలందరికీ హ ృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలను అవసరాలను తీర్చే బాలమోల రాధ తుకారాం గారి సేవలను గుర్తించిన ప్రజలు గ్రామ సర్పంచ్ గా పట్టం కట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధే తన ప్రధాన లక్షమని స్పష్టం చేశారు గ్రామ ప్రజల పూర్తి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా క ృషి చేస్తానని తెలిపారు మా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి పదంలో నడిపిస్తానని వారు తెలిపారు

# జిన్నారం మున్సిపాలిటీలో పన్ను వసూళ్ల ప్రక్రియ ప్రారంభం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ కమిషనర్ సిహెచ్.తిరుపతి ఆదేశాల మేరకు జిన్నారంలో అధికారులు ఇంటి పన్ను వసూళ్ల కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ సిబ్బంది పన్నులు వసూలు చేసి రశీదులు అందజేశారు. ఇంటి పన్నుతో పాటు ఇతర బకాయిలను సకాలంలో చెల్లించి నూతన మున్సిపాలిటీ అభివ ృద్ధికి ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు. పన్నులు సకాలంలో చెల్లిస్తేనే పట్టణంలో మౌలిక వసతుల కల్పన వేగవంతమవుతుందని స్పష్టం చేశారు. పట్టణ పౌరులు బాధ్యతాయుతంగా పన్నులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పన్ను చెల్లింపుదారులు పాల్గొన్నారు.

# నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం,గడ్డపోతారం మున్సిపాలిటీల పరిధిలో చేపట్టనున్న అభివ ృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శనివారం ఉదయం రానున్నట్లు కమిషనర్లు వెంకట రామయ్య, సిహెచ్.తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. గడ్డపోతారం మున్సిపాలిటీలో ఉదయం 10 గంటలకు సిసి రోడ్డు ,యూజీడి నిర్మాణ పనులకు శంకుస్థాపన, అనంతరం ఉదయం 10:30 గంటలకు జిన్నారం మున్సిపల్ పరిధిలోని రాళ్లకత్వ లో సీసీ రోడ్డు, యూజీడి నిర్మాణ పనులు, అనంతరం 10:45 నిమిషాలకు రాళ్లకత్వ తాండాలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని కమిషనర్ తిరుపతి పేర్కొన్నారు. అభివ ృద్ధి కార్యక్రమాల్లో ఆయా శాఖల అధికారులు సిబ్బంది సకాలంలో పాల్గొని జయప్రదం చేయాలని కమిషనర్లు కోరారు.

# గోల్డ్ చైన్ కొంటానని... చైన్తో పారిపోయిన దుండగుడు

**జిన్నారం మేజర్ న్యూస్:**

## బొల్లారంలో ఘటన కేసు నమోదు చేసిన పోలీసులు

బొల్లారం గ్రేటర్ పరిధిలోని శ్రీ శివం జువెలర్స్ షాప్ లో గోల్డ్ చైన్ కొనుగోలు చేస్తానని చెప్పి గుర్తుతెలియని వ్యక్తి అపహరించుకుపోయిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. సిఐ ఎం.రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... బొల్లారం గ్రేటర్ శివారులోని మల్లంపేట క్రాంతి నగర్ లో నివసించే హర్షిత్ సోనీ శ్రీ శివం జువెలర్స్ షాప్ తో బొల్లారంలో గోల్డ్ బిజినెస్ చేస్తున్నాడు. ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు ఓ గుర్తు తెలియని వ్యక్తి గోల్డ్ చైన్ కొంటానని వచ్చాడు. ట్రే లో నుంచి గొలుసును చూపించగా అందులో ఒక చైన్ కావాలన్నాడు. ఆ చైన్ తూకం వేయగా 6 గ్రాములు ఉంది. డబ్బులు స్కాన్ చేస్తే కావడం లేదన్నాడు. దీంతో గోల్డ్ స్మిత్ భార్య శిల్పా సోనీ మరో స్కానర్ కు వేయాలని చెప్పింది. డబ్బులు వెయ్యకుండా ఆ వ్యక్తి గోల్డ్ చైన్ తో అక్కడి నుంచి ద్విచక్ర వాహనం తో పారిపోయాడు. కంగారుపడ్డ గోల్డ్ స్మిత్ హర్షిత్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. బొల్లారం పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రమాదాల నివారణకు భారీ గేట్ల ఏర్పాటు




## చేర్యాల సీఐ ఎల్ శ్రీను

**చేర్యాల మేజర్ న్యూస్ ......**

చేర్యాల:ప్రమాదాలు జరగకుండా, ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు భారీ గేట్లు ఏర్పాటు చేసినట్లు చేర్యాల సిఐ ఎల్ శ్రీను,ఎస్ఐ నవీన్ తెలిపారు. భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేందుకు, రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ అధికారులు తెలిపారు. శుక్రవారం స్థానిక లక్ష్మి నర్సింహా ఆటో మొబైల్ యజమాని బద్దిపడిగ నర్సింహా రెడ్డి సౌజన్యంతో నూతనంగా అందజేసిన 2 భారీగేట్ల ను చేర్యాల పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం మార్గాల్లో జాతీయ రహదారిపై సీఐ,ఎస్ఐ లు ప్రారంభించారు. ఈ సందరరేగా సీఐ శ్రీను మాట్లాడుతూ. పట్టణంలో వివిధ బ్లాక్‌స్పాట్ల వద్ద ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా, వాహనాల వేగాన్ని నియంత్రించడానికి భారిగేట్ల ప్రమాదాల గుర్తింపు సూచికల బోర్డులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.. ప్రజలు రోడ్డుప్రమాదాల బారిన పడకుండా పాఠశాలలు, కళాశాలలు, ముఖ్యమైన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు పోలీస్ అధికారులు. భారీగేట్ల ఏర్పాటకు సహకరించిన నర్సింహా రెడ్డిని పోలీసు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ ఎలుగల మల్లేశం, తౌట రామాంజనేయులు,ఉప్పల నాగరాజు గుప్త, అంబాల శ్రీనివాస్ గౌడ్,బూరుగు సురేష్ గౌడ్,బండి గోవర్ధన్ గౌడ్, గందె వేణు,గణేష్ తివారి, కర్క కరా?కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



## - తూప్రాన్ ఆర్డీవో, జయ చంద్రారెడ్డి

**తూప్రాన్: మేజర్ న్యూస్.**

భూభారతి కార్యక్రమం ద్వారా రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులకు తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన డివిజనల్ కార్యాలయంలో తహసీల్దార్లు, చంద్రశేఖర్ రెడ్డి, జ్ఞాన జ్యోతి, ఆంజనేయులు, శివ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్లు, శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సీనియర్ అసిస్టెంట్లు మరియు రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక సమావేశం



నిర్వహించారు. భూ భారతి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులు వెంటనే డిస్పోజ్ చేయాలని, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 60 రోజులకంటే ఎక్కువగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అలాగే సాదాబైనామా ఎన్ ఎఫ్ బి ఎస్, ప్రజావాణి దరఖాస్తులు, మీసేవ దరఖాస్తులు తదితర రెవెన్యూ సంబంధిత అంశాలపై విస్త ృతంగా చర్చించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతమైన సేవలు అందించాలని ఆదేశించారు.ఈ సమావేశానికి తూప్రాన్ డివిజన్ లోని అన్ని మండలాల తహసీల్దార్ లు డిప్యూటీ తహసీల్దార్ లు, రెవెన్యూ సిబ్బంది హాజరయ్యారు.

# ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ పంపిణీ..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ చిమ్మణమైన శైలజ శ్రీనివాస్, ల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ లు అందించడం జరిగింది, ఈ సందరరేగా సర్పంచ్ శైలజ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు గ్రామంలో ప్రతి ఒక్క అర్హులకు అందజేస్తా అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ రాజశేఖర్, మరియు వార్డు సభ్యులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**చేర్యాల మేజర్ న్యూస్ ...**



చేర్యాల పట్టణ శివారులోని ఎల్లమ్మ దేవాలయం వద్ద ప్రధాన రహదారిపై గురువారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒక యువకుడు, దంపతులు తీవ్రంగా గాయపడిన విషయం విదితమే. కాగా గాయపడిన దంపతులలో భర్త బాల్ రెడ్డి హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మ ృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మ ృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉండగా భార్య రజిత తీవ్ర గాయాలతో హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. బాల్ రెడ్డి మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేర్యాల మార్చురీకి తరలించారు.

# యూరియా బుకింగ్ యాప్ పై అవగాహన.....



**మద్దూరు/మేజర్ న్యూస్....**

యూరియా బుకింగ్ యాప్ పై వ్యవసాయ విస్తరణ అధికారిని కల్పన శుక్రవారం మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రైతులు తాము వేసిన పంట విస్తరణ ఆధారంగా పంటకు కావలసిన యూరియాను యాప్ లో బుక్ చేసుకోవడం పై రైతులకు అవగాహన కల్పించారు. తమ స్మార్ట్ ఫోన్లో యాప్ ని డౌన్లోడ్ చేసుకొని తమ పంట విస్తరణ ఆధారంగా యాప్ లో బుక్ చేసుకున్న యూరియాను తాను ఎంచుకున్న డీలర్ షాపులో 24 గంటలలో పొందవచ్చని సూచించారు. ఈ యాప్ ఈనెల 20 తేది నుండి అమరులోకి వస్తుందని తెలిపారు. ఈ విధానం ద్వారా రైతులు వారికి నచ్చిన డీలర్ వద్ద జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో చోరీ.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని తోర్నాల గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిల్వచేసిన ధాన్యం గురువారం రాత్రి చోరీకి గురయ్యింది. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు చొప్పరి యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు నిల్వ చేసుకున్న ధాన్యం రాశుల నుంచి సుమారు 15 బస్తాల ధాన్యాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. అదేవిధంగా కేంద్ర మద్ద ఏర్పాటు చేసిన రెండు హైమాస్ లైట్లను ఎత్తుకెళ్లడంతోపాటు అక్కడ ఏర్పాటు చేసిన చార్జింగ్ పెట్టే బోర్డులను ధ్వంసం చేసి వెళ్లినట్లు తెలిపారు. దీనిపై కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు యాదగిరి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.



# రామస్వామి దేవాలయం మాజీ చేర్మెన్ హన్మంత్ రావు దేశ్ ముఖ్ మృతి



- పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
- హన్మంత్ రావు దేశ్ ముఖ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన రాజకీయ ప్రముఖ నాయకులు

**యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 19)**: మండలం జుంటుపల్లి రామస్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ హనుమంతరావు దేశ్ ముఖ్ (గోపి దొర) మృతి తీరని లోటు అని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి అన్నారు.హన్మంత్ రావు తెల్లవారుజామున మృతి నేపథ్యంలో ఆయన జుంటుపల్లి గ్రామనికి వెళ్లి ఆయన భౌతిక దేహంపైపూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి హన్మంత్ తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. హన్మంత్ రావు పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. టిపిసిసి ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తంరావు, జుంటుపల్లి గ్రామ సర్పంచ్ శ్రీవాణిరమేష్ గౌడ్, మాజీ సర్పంచులు రాఘవేంద్రరావు,వెంకట్ రెడ్డి నాయకులు పార్థసారథి రావు, రవీందర్ రావు, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,సోసైటీ చేర్మెన్ సురేందర్ రెడ్డి వైస్ చేర్మెన్ వద్దే రాములు తదితరులు ఉన్నారు.



# విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై 22న ప్రయోగాత్మకంగా మాక్ ఎక్సర్ సైజ్

- కలెక్టర్ ప్రతీక్ జైన్







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19)**: ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఈ నెల 22వ తేదీన జిల్లాలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టేబుల్ టాప్ (మాక్) ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, విపత్తులు సంభవించిన సమయాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంపొందించేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించాలని ఆదేశించింది. శుక్రవారం హైదరాబాద్‌లోని టీ.జీ.ఐ.సి.సి.సి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎన్.డీ.ఎం.ఎ మేజర్ సుధీర్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ హసనైన్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ ఇతర ఉన్నథాధికారుల తొ కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాక్ ఎక్సర్ సైజ్ చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీ.ఎస్, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఉన్నతాధికారులు దిశా నిర్దేశం చేశారు. విపత్తులు సంభవించిన సమయంలో సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమం ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు.రాష్ట్రంలోని సుమారు 10 జిల్లాల లో భారీ వర్షాల కారణంగా వరద పరిస్థితి దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విపత్తుల నిర్వహణ విషయంలో అప్రమత్తతను పెంపొందించేందుకు ఈ నెల 22న మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించాలని ఆదేశించిందని అన్నారు. ఇది ప్రయోగాత్మక కార్యక్రమం అయినప్పటికీ పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విపత్తులు సంభవించినప్పుడు అందుబాటులో ఉండే వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం, లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించడం, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం, లోలెవల్ వంతెనలు, కాజ్ వేల గుండా రాకపోకలను నిషేధించడం, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు తక్షణ సహాయక చర్యలు చేపట్టడం, అంబులెన్సులు, లైఫ్ బోట్స్, లైఫ్ జాకెట్స్ అందుబాటులో ఉంచడం, రెస్క్యూ టీంలు, మెడికల్ టీంలను ఏర్పాటు చేయడం, ఇతర సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సి ఉంటుందన్నారు. తద్వారా ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ఎక్కువగా ఆస్కారం ఉంటుందని అన్నారు. 22వ తేదీ నాటి మాక్ ఎక్సర్ సైజ్ సందర్భంగా ఈ తరహా అన్ని చర్యలు ప్రయోగాత్మకంగా చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించడం వల్ల విపత్తులను ఎదుర్కొనే విషయంలో ఏ మేరకు సన్నద్ధత కలిగి ఉన్నామనే విషయం వెల్లడి అవుతుందని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరి చేసుకునేందుకు, అవసరమైన పరికరాలను సమకూర్చుకునేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖల అధికారులు అందరూ మాక్ ఎక్సర్ సైజ్ ను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని, క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేలా వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తుల సమయంలో నీటిపారుదల, అగ్నిమాపక, విద్యుత్, రహదారుల, పోలీస్, రెవెన్యూ, వైద్య, పౌరసరఫరాల తదితర శాఖల అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సుధీర్, అడిషనల్ ఎస్ పి రాము నాయక్ ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బీహార్ సీఎం నితీశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలి

- కొడంగల్‌లో ర్యాలీ, అధికారులకు వినతి




ఎస్సైకు వినతి పత్రం అందిస్తున్న ముస్లింలు, మైనారిటీ నాయకులు

**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 19)**: ముస్లిం మహిళా డాక్టర్ హిజాబ్ లాగిన బీహార్ సీఎం నితీశ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ముస్లింలు, మైనారిటీ నాయకులు డిమాండ్ చేశారు. సీఎం నితీశ్‌కుమార్ ప్రవర్తనను నిరసిస్తూ శుక్రవారం కొడంగల్ పట్టణంలోని మక్కామస్జిద్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జీవీ.సత్యనారాయణకు, తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాట్నాలో వైద్యులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఓ ముస్లిం మహిళా డాక్టర్ హిజాబ్ లాగడం ఎంత వరకు సమంజసం అన్నారు. వెంటనే సీఎం నితీశ్‌కుమార్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్, హాఫీజ్ అబ్దుల్ కరీం అష్రఫీ, ఎస్ఎం.గౌసన్, హాఫీజ్ షేక్ ఆదిల్, అఫ్రోజ్‌ఖాన్, ఖాసీమ్ అలీ, అబ్దుల్ ఖాదర్, ఛోటేమీయా, జియావుద్దీన్, షాకీర్ ఖాద్రి, షేక్ రుమాన్, అర్షద్ అలీ ఖాద్రి, సర్తాజ్ హుసేన్, అజహర్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

# విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి : కాంతమ్మ



**శామీర్ పేట, మేజర్ న్యూస్(డిసెంబర్19)** విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని మేడ్చల్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని కాంతమ్మ అన్నారు. శుక్రవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధి జగ్గన్ గూడలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా 3వ స్థాయి స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,అనంతరం జ్యోతి ప్రజ్వల చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఈ క్రీడా పోటీలు మూడు రోజులపా టు జరగనున్నాయని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో మొత్తం 12 మైనార్టీ స్కూల్ నుండి 900 మంది విద్యా ర్థులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆక ట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మార్కె ట్ కమిటీ చైర్మన్ నర్సిములు యాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, క్రీడా అధికారి సోమే శ్వర్, మూడు చింతలపల్లి మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



యూరియా కొనుగోలుకు నూతన ఒరవడి

# 'ఫర్టిలైజర్ మొబైల్ యాప్'

● రైతులకు ఇంటి నుంచే బుకింగ్ సౌకర్యం : మేడ్చల్ మల్కాజ్గిరిలో ఈ నెల 22 నుండి అమలు

● జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(డిసెంబర్,19):** వ్యవసాయ శాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో యూరియా పంపిణీలో రైతులకు ఎదురయ్యే ఇబ్బందులను పూర్తిగా తొలగించేందుకు కీలక చర్యలు తీసుకున్నారు. ఇకపై రైతులు యూరియా కొనుగోలు కోసం లైన్లలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, ప్రత్యేకంగా రూపొందించిన 'ఫర్టిలైజర్ మొబైల్ యాప్' ద్వారా ఇంటి వద్ద నుంచే యూరియాను బుక్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని రైతులందరికీ ఈ సౌకర్యం ఈ నెల 22వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. రైతులు ఈ 'ఫర్టిలైజర్ మొబైల్ యాప్'ను ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వినియోగదారులు తమ మొబైల్ నంబర్‌ను ఉపయోగించి సులభంగా లాగిన్ అవ్వవచ్చు. అంతేకాకుండా, జిల్లాలోని రిటైలర్ల వారీగా యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాకును ఎవరైనా తనిఖీ చేసుకునే అవకాశం ఈ యాప్‌లో ఉంటుంది. యూరియా బుకింగ్‌కు పట్టా భూ యజమానులు, పట్టాదారులు, నాన్-పట్టా/రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులు. బుకింగ్‌ను ధృవీకరించడానికి, మీ పట్టా పాస్ బుక్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు ఒక ఓటిపి పంపబడుతుంది. బుకింగ్ విజయవంతమైన తర్వాత, రైతుల రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుంది.?యూరియా కేటాయింపులో పారదర్శకత పాటించేందుకు, మీ భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుంది. పంపిణీని సమర్థవంతంగా నిర్వహించడానికి, బుకింగ్‌లు సాగు విస్తీర్ణం ప్రకారం నిర్దిష్ట విరామాలలో బహుళ విడతలుగా (స్ప్లిట్స్) విభజించబడ్డాయి. ఉదాహరణకు, 1 నుండి 5 ఎకరాలకు 2 స్ప్లిట్స్ (రెండు స్ప్లిట్స్ మధ్య 15 రోజుల వ్యవధి) మరియు 20 ఎకరాల కంటే ఎక్కువ ఉన్న వారికి 4 స్ప్లిట్స్‌లో కేటాయింపు ఉంటుంది.రైతులకు కొనుగోలులో పూర్తి స్వేచ్ఛ కల్పిస్తూ, బుక్ చేసుకున్న యూరియాను జిల్లాలోని ఏదైనా అధీకృత రిటైలర్ లేదా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నుండి కొనుగోలు చేసే అవకాశం కల్పించారు. అంతేకాకుండా, కేటాయించిన మొత్తం బుకింగ్ పరిమాణాన్ని కూడా వివిధ రిటైలర్ల నుండి పొందే సౌలభ్యం ఉంది.




**రైతులు తప్పక గమనించవలసిన అంశం:**

బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్‌గా ఉంటుంది. ఆ తర్వాత, గడువు ముగిసిన బుకింగ్‌లలోని స్టాక్‌ను తిరిగి సిస్టమ్‌లోకి విడుదల చేస్తారు. అలాగే, సాగు ట్యాబ్‌లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చడానికి వీలు ఉండదు. ఈ నూతన మొబైల్ యాప్‌ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ విజ్ఞప్తి చేశారు.

# పేదల ఆరోగ్యానికి పెద్దపీట

● ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ముప్ప రామారావు

● కార్మికులు –పేదల సంక్షేమమే లక్ష్యం: మాదిరెడ్డి నరేందర్ రెడ్డి




**కీసర, మేజర్ న్యూస్,(డిసెంబర్ 19)**: కార్మికులు, పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని, దమ్మాయిగూడలో సీఐటీయూ సేవా బాట పట్టింది. జీహెచ్ఎంసీ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈసీఐఎల్ సౌత్ కమలానగర్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్, నవోదయ సంక్షేమ వేదిక, సీఐటీయూ కీసర మండల కమిటీలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. దమ్మాయిగూడ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప రామారావు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముప్ప రామారావు మాట్లాడుతూ,... పేదలు, కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు సీఐటీయూ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. పేద ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం, అవసరమైన వారికి కాటరాక్ట్ ఆపరేషన్లు చేయించడం, కంటి అద్దాలు సరసమైన ధరలకు అందించడం గొప్ప సామాజిక సేవగా పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.

**సేవలకు భరోసా:**

దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సీఐటీయూ నిర్వహిస్తున్న సేవలు పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నాయన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

**బ్రెస్ట్ క్యాన్సర్ స్కానింగ్ సెంటర్ ప్రారంభం:**

ఈ సందర్భంగా మేడ్చల్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ బీ?బ్లాక్ అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు బ్రెస్ట్ క్యాన్సర్ స్కానింగ్ మెడికల్ సెంటర్‌ను ప్రారంభించారు. మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన ఆరోగ్య సమస్యల్లో బ్రెస్ట్ క్యాన్సర్ ఒకటని, దీనిని ప్రారంభ దశలోనే గుర్తించి నివారించేందుకు ఇలాంటి పరీక్షలు అత్యంత అవసరమని పేర్కొంటూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, ఈగ రాజు ముదిరాజ్ కూడా సీఐటీయూ కార్యక్రమాలకు సహకారం అందిస్తామన్నారు.

**176 మందికి పరీక్షలు:**

ఈ వైద్య శిబిరంలో 176 మందికి పైగా వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ డాక్టర్లు కంటి పరీక్షలు, సాకేత్ – దమ్మాయిగూడ పద్మసాయి డెంటల్ క్లినిక్స్ డాక్టర్ నిమిలే దినేష్ దంత పరీక్షలు, నాగారం దియా స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ డాక్టర్లు చర్మ పరీక్షలు, సియాన్ క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ డాక్టర్లు బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు, నాగారం సహస్ర హోమియో క్లినిక్ డాక్టర్ విశ్వనాథ రెడ్డి సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. కమలానగర్ పీపుల్స్ డయాగ్నోస్టిక్స్ ల్యాబ్ సిబ్బంది బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేయగా, 11 మంది పేదలకు ఉచితంగా కాటరాక్ట్ ఆపరేషన్లు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ సిహెచ్ వరప్రసాద్, నవోదయ సంక్షేమ వేదిక అధ్యక్షురాలు శ్రీదేవి, సీఐటీయూ కార్యదర్శి బీ. నర్సింగ్ రావు, బాధ్యులు సిహెచ్ దేవిరెడ్డి, నాయకులు పురుషోత్తంరెడ్డి, కార్తీక, చింతకింది అశోక్, గడ్డం వెంకటేష్, మోత్కుపల్లి రాములమ్మ, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు బోడ యాదయ్య, గోపి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




## తిరుమలలోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తాండూరు ఎమ్మెల్యే కుటుంబం


● మనవడికి పుట్టు వెంట్రుకలు తీయించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ● అందరికీ మంచి జరుగలీ అని కోరుకున్న ఎమ్మెల్యే బుయ్యని



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 19): వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులు శుక్రవారం నాడు తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించు కున్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆయన సతీమణి ఐన అరుణ, కొడుకు శివకుమార్, కోడలు కావ్య, మనవడి తో పాటు వారి కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తన మనవడి కీ పుట్టు వెంట్రుకలు తీయించారు ఈ సందర్భంగా తాండూరు ప్రాంతం అన్నీ రంగాలలో అభివృద్ధి జరుగా లి అని, అందరికీ మంచి జరుగాలి అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తా..

● ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 19): తాండూరు నియోజకవర్గం యాలాల మండలం ముద్దాయి పేట్ గ్రామంలో భక్తుల కొంగు బంగారంగా కొలువుదీరిన జగన్మాత రేణుక ఎల్లమ్మ తల్లి తిరుణాల్ జాతర సందర్భిం చిన తెలంగాణ శాసనమండలి లో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రత్యే క పూజలు,మంగళ హారతుల తో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న మహేందర్ రెడ్డి. అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలతో కలిసి బోనం ఎత్తిన మహేందర్ రెడ్డి ఆలయ అభివృద్ధికి గతంలో తాను ఎమ్మెల్యేగా మంత్రిగా కృషి చేశానని, అలాగే ప్రస్తుతం కూడా దేవాలయం అభివృద్ధికి తన వంతుగా నిధులు ఇచ్చి భక్తుల కోసం మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరుస్తామని మహేందర్ రెడ్డి తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా బాబన్న

● వడ్డే అక్కమ్మ కూతురు సరితకు చెవ్వు ఆపరేషన్ చేయించి మానవత్వం చాటిన సిటీ కేబుల్ ఎండి నరసింహారెడ్డి(బాబన్న)



తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్19): తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ మైన వడ్డే అక్కమ్మ ,అంజి కూతురు సరిత పుట్టుకతో చెవిటి మూగ కుటుంబ సభ్యులకు ఆర్థిక స్తోమత లేక సరితకు ఆస్పత్రిలో చూపించలేక పోయారు. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తమ్ముడు సిటీ కేబుల్ ఎండి నరసింహారెడ్డి( బాబన్న) తన సొంత ఖర్చులతో సరితకు హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చెవుల ఆపరేషన్ చేయించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

# చల్మెడలో పెద్దపులి సంచారం

**రామాయంపేట మేజర్ న్యూస్**



గత వారం రోజులుగా కామారెడ్డి జిల్లాలోని పెద్దమల్లారెడ్డి,కంచర్ల గ్రామాలలో పెద్దపులి తిరుగుతున్నట్లుగా ఫారెస్ట్ అధికారులు గుర్తించినందున, అట్టి పెద్దపులిని శుక్రవారం ఉదయం చల్మెడ గ్రామ శివారులో గల మల్లన్న గుట్ట వద్ద రైతు పొద్దున వ్యవసాయం పొలం వద్ద బర్రె పాలు పిండుకుని వస్తున్న సమయంలో వెనుక నుండి పరిగెత్తుకుని వస్తున్న పులిని గమనించి కేకలు వేయడంతో పులి అక్కడ నుంచి వెళ్లిపోవడం జరిగిందన్నారు. అతను వెంటనే పోలీస్ మరియు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో అధికారులు హుటా హుటీన సంఘటన స్థలానికి చేరుకొని పెద్దపులి అనవాళ్లను సేకరిస్తున్నారు. గ్రామస్తులు మల్లన్న గుట్ట ప్రాంతంలో తిరుగవద్దని పెద్దపులి కనిపించినట్లయితే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విద్యాసాగర్, ఎస్సై రాజేష్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లక్ష్మణ్ గీత ,ప్రమీల, కార్యదర్శి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై అవగాహన



**రామాయంపేట మేజర్ న్యూస్**

రైతులు యూరియా కొనుగోలు ఇప్పుడు కేవలం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే చేయాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశాలు జారీ చేసింది. దీనివల్ల రైతులు ఎరువుల దుకాణాల వద్ద క్యూ లైన్లలో నిలబడాల్సిన అవసరం లేకుండా, తమ పంట విస్తీర్ణం ఆధారంగా అవసరమైన యూరియా సమయానికి ముందుగానే బుక్ చేసుకునే సౌకర్యం లభిస్తుంది.జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ శుక్రవారం రామాయపేటలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం ఆవరణలో రైతులకు ఈ యాప్ డౌన్లోడ్ చేయడం, యాప్ ఉపయోగించే విధానం వంటి అంశాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సీజన్‌లో రైతులు యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొన్న దృష్ట్యా, ఈ యాప్ మాధ్యమంగా రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందే విధంగా వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా ఈ వ్యవస్థను రూపొందించిందని తెలిపారు.ఆండ్రాయిడ్ ఫోన్ కలిగిన రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుండీ "ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్ డౌన్లోడ్ చేసుకొని, తమ మొబైల్ నంబర్ ఆధారంగా ఓటిపి ద్వారా రిజిస్టర్ కావచ్చని తెలిపారు. అనంతరం పట్టాదారు పాస్‌బుక్ వివరాలు, పంట వివరాలు యాప్‌లో నమోదు చేసిన రైతులు తమ విస్తీర్ణం మేరకు యూరియా దరఖాస్తు చేసుకొని, సమీపంలోని డీలర్ దుకాణంలో లభ్యత ఆధారంగా సులభంగా యూరియాను పొందవచ్చని వివరించారు.అలాగే, ఎరువుల డీలర్లు కూడా యూరియా అమ్మకాలు కేవలం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ మరియు ఈ-పాస్ మెషిన్ ద్వారా మాత్రమే నిర్వహించాలన్న ఆదేశాలను జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనారాయణ, నార్సింగి మండల వ్యవసాయ అధికారి భరత్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

# రంగుల అన్వేషణలో ప్రతిభా ప్రదర్శన

**పటాన్ చెరు మేజర్ న్యూస్...**



.జీఎస్ హెచ్ఎస్ లోని లలిత కళల విభాగం ఆధ్వర్యంలో రంగు అధ్యయన కోర్సు ఫలితాలను ప్రదర్శించే ప్రదర్శనను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ఇందులో రంగు సిద్ధాంతం, దాని వ్యక్తీకరణ వినియోగాల యొక్క లోతైన విశ్లేషణను ప్రతిబింబించేలా విద్యార్థులు కళాకృతులను ప్రదర్శించారు. రంగుల ప్రాథమిక అంశాలు, రంగు ప్రణాళిక, దృశ్య సంభాషణలో వాటి పాత్ర యొక్క సమగ్ర అధ్యయనం ద్వారా అభివృద్ధి చేసిన వాటిని ప్రదర్శించారు.పాఠ్యాంశాలలో భాగంగా, విద్యార్థులు లియోనార్డో డా విన్సీ, పాబ్లో పికాసో, విన్సెంట్ వాన్ గోహ్, సాల్వడార్ డాలీ, రాజా రవివర్మ, జామిని రాయ్ వంటి ప్రముఖ కళాకారులచే ప్రేరణ పొందిన మాస్టర్ కలర్ స్కీములను విశ్లేషించి సాధన చేశారు. ఈ కోర్సు చరిత్ర పూర్వం నుంచి వర్తమాన కాలం వరకు కళాత్మక సంప్రదాయాలను ప్రతిబింబించడమే గాక, భారతీయ, పాశ్చాత్య కళా ధోరణులను కలిగి ఉంది. ఇవన్నీ రంగుల వినియోగంపై విస్తృత చారిత్రక, సమకాలీన దృక్పథాన్ని విద్యార్థులకు అందించాయి.లలిత కళల విభాగం ఆచార్యుడు డాక్టర్ ఆదిశేషయ్య సాదే మార్గదర్శనంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు. జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ శామ్యూల్ థరూర్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, కోర్సు సమన్వయకర్త డాక్టర్ లలిత సింధూరి తదితరులు విద్యార్థుల సృజనాత్మకత, కళాకృతులలో ప్రదర్శించిన విద్యాపరమైన నైపుణ్యాలను అభినందించారు.రంగును శక్తివంతమైన దృశ్య భాషగా విద్యార్థులు అర్థం చేసుకున్నందుకు, నిర్మాణాత్మక కళా విద్య యొక్క ప్రభావానికి ఈ ప్రదర్శన నిదర్శనంగా నిలిచింది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఆలయ కమిటీ చైర్మన్..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్,తో పాటు5 వార్డు సభ్యులతోపాటు సుమారు 50 మంది శుక్రవారం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.అలాగే చల్మెడ,వెంకటాపూర్ (కె) గ్రామాలలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ప్రతి ఒక్క కార్యకర్తను కడుపులో పెట్టి చూసుకుంటామన్నారు.రానున్న రోజుల్లో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో మండలంలోని గ్రామాల అభివృద్ధికి తోడ్పడు తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, తిరుమల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్,ఎల్లా గౌడ్, మాజీ సర్పంచులు నారాయణ, నాగరాజు,అబ్బారెడ్డి, పెంటయ్య,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రానికి చెందిన బండారి రాజయ్య (60) ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గేరిగంటి బాబు, వార్డు సభ్యులు టంకరి ప్రశాంత్,బండారి ఎల్లం, గ్రామస్తులు సిద్ధరాం రెడ్డి, గరుగుల సుధాకర్, చల్మెటి శివప్రసాద్, జాల పోచయ్య,అమర్,సుధాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక ట్రాక్టర్ బోల్తా పలువురికి గాయాలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) శివారులోని పోచమ్మ వాగు వద్ద శుక్రవారం ట్రాక్టర్ ప్రమాదం జరిగింది. కల్వకుంట నుంచి ధర్మారం వెళ్తున్న ఇటుకల లోడ్ ట్రాక్టర్, అతివేగం కారణంగా అదుపుతప్పి వాగులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళా కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే వారిని 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యోగాల భర్తీకొరకై మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు.

**మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలలో ఖాళీలు గల అకౌంటెట్ (04) మరియు ఎ.యన్.యమ్. (05) ఉద్యోగాల భర్తీకొరకై మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు తేది.10.11.2025, 2025-26 సం,, నికిగాను జిల్లా విద్యాశాఖాధికారి మరియు ఎక్స్ ఆఫీసియో జిల్లా ప్రాజెక్ట్ అధికారి సమగ్రశిక్ష మెదక్ జిల్లా కార్యాల యంలో సమర్పించియున్నారు, అభ్యర్థుల అభ్యంతరాలు కూడ తేది. 27. 11.2025 నాటి వరకు స్వీకరించాము. అట్టి అభ్యంతరాలు పరిశీలించిన తర్వత సవరవణ మెరిట్లిస్ట్ వివరాలను జిల్లా విద్యా శాఖాధికారి వెబ్ సైట్ (%https://medakdeo.com%/) నందు పొందుపర్చనైనది.